**A P T F**

Phones : Hyd :23232616
Vja : 2433505
Fax : 040 - 23243099

# ANDHRA PRADESH TEACHERS' FEDERATION

*(Established : 1947 :: Regd No. 257 - Recognition G.O. No.167)*

**Chennupati Lakshmaiah Bhavan,5-9-839,Gunfoundry, Hyderabad-1**
**Singaraju Bhavan, 29-7-22,Suryaraopet,Vijayawada-2**

*President:*
**N. RAGHURAMI REDDY**
M.A., B.Ed.,
Cell : 94904 81577

*General Secretary:*
**P. PANDURANGA VARAPRASADA RAO**
B.Sc, B.Ed.,
Cell : 94408 83829


---

Camp : Hyderabad

Date : 26-09-2013

## పత్రికాప్రచురణార్థము

## నూతన వేతనసవరణ ఆర్థిక లబ్ద 2013 జూన్ 1నుండి ఉండాలి - ఏపిటియఫ్ ప్రతిపాదన

తేది 26-09-13 మద్యాహ్నం 3:30గంటలకు 10వ వేతనసవరణ సంఘం కమీషనర్ శ్రీ పి.కె. అగర్వాల్‌గారి ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన నూతన వేతన సవరణ ఏవిధంగా ఉండాలో తమ సంస్థ ప్రతిపాదనలను వివరించినట్లు ఏపిటియఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్. రఘురామి రెడ్డి, పి. పాండురంగ వర ప్రసాదరావు తెలియచేసారు. నూతనవేతనాలు తేది. 1-07-2013నాడు అమలులోకి రావాలి. నూతన వేతనాల్లో కనీస వేతనం 15,000 ఉండాలని గరిష్ఠ వేతనం 1,22,300 ఉండాలని కోరినట్లు తెలిపారు. మాస్టర్‌స్కేల్ 15000-1,22,300గా ఉండాలని, కనిష్ఠ - గరిష్ఠ వేతన వ్యత్యాసం 1:8.15 ఉండాలని సూచించారు ఇంక్రిమెంట్లు రేటు 3% ఉండాలని ప్రతిస్టేజ్‌కి ఇది పెరగాలని కోరారు. 9వ వేతన సవరణమాదిరిగానే 32 గ్రేడ్స్ ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వేతనాలతో ఉపాధ్యాయుల వేతనాలు సమానం కావాలని తాము ప్రముఖంగా వాంచిస్తున్నట్లు తెలియచేసారు. అట్లా కాని పక్షంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల వేతన స్కేల్ 24,785 - 58,145గాను స్కూల్ అసిస్టెంట్ వేతన స్కేల్ 23,310 - 80,350గాను, గెజిటెడ్ ప్రదానోపాధ్యాయులకు 42,200 - 99,345గాను మండల విద్యాశాఖాధికారులకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల వేతనాలతో సమానం చేయాలని సూచించినట్లు చెప్పారు. ఫిట్‌మెంట్ 61% ఉండాలని కొరినట్లు తెలిపారు - అప్రయత్న పదోన్నతి పథకం 5/10/15/20/25 సంవత్సరాలు ఉండాలని ఇంటి అద్దె అలవెన్స్ హైదరబాద్, విజయవాడ, విశాఖకు 40%, ఇతర మునిసిపల్ కార్పొరెషన్స్, జిల్లా కేంద్రాలకు 30%, ఇప్పటికే 14.5% పొందుతున్న పట్టణాలకు 25% మరియు ఇతర గ్రామాలకు పట్టణాలకు 20% ఉండాలని కోరారు. అలాగే అన్ని అలవన్సులు 100% పెంపుదల ఉండాలని, మహిళా ఉద్యోగులకు శిశుసంరక్షణ సెలవు 2సం// ఇవ్వాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సొర్సింగ్ విధానం రద్దు చేయాలని, ఫ్యామిలి పెన్షన్ 30% నుండి 40% కి పెంచాలని కమీషనర్‌ను కొరినట్లు తెలిపారు. వేతన సవరణ సంఘం కమీషనర్‌ను కలసిన బృందంలో ఏపిటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి. వెంకటపతిరాజు, వి. మనోహర్ రాజులు ఉన్నారు.

(యన్. రఘురామి రెడ్డి)
అధ్యక్షులు

(పి. పాండురంగ వర ప్రసాదరావు)
ప్రధాన కార్యదర్శి

(బి. వెంకటపతిరాజు)
కార్యదర్శి

(వి. మనోహర రాజు)
కార్యదర్శి